474) రామక్రియ

ప॥ వినవమ్మ జానకి నీవిభు డింతసేసినాడు। యెనసి యీారఘురాము డిక నేమి సేసునో॥

చ॥ వానరులదండు గూడి వారిధి కొండల గట్టి। ఆని లంక చుట్టిరా నదే విడిసె।
కోనల ద్రికూటమెక్కె గొడగు లన్నియు జెక్కె। యేనెపాన రాఘురాము డిక నేమిసేసునో॥

చ॥ కోరి ఇంద్రజిత్తు జంపె కుంభకర్ణు నిర్జించె।ఘోరదానవులనెల్ల కూలగుమ్మెను।
మారణహోమము సేసె మతకమింతా జెరిచె। యీారసాన రఘురామ డిక నేమిసేసునో॥

చ॥ లావున రావణు జంపె లంక విభీషణు కిచ్చె। చేవల నో సీత నిన్ను జేకొనెను।
భావించి శ్రీవేంకటాద్రి బట్టము దా గట్టుకొనె। యీావలనావల నాత డిక నేమిసేసునో॥